


రూ. 1,725/- కైనెటిక్ మిక్సీ బహుమతికి అర్హత పొందిన కథ.

# "1,2,3,4,5,6,7,8,9,–"

వీటిలో కొన్ని సరిసంఖ్యలు, మరికొన్ని బేసిసంఖ్యలు

ఏ లెక్కలోనయినా శేషం మిగలకుండా వుండాలంటే సరిసంఖ్యనే ఎన్నుకోవడం సముచితమయిన నిర్ణయం. ఒకవేళ బేసిసంఖ్య అనివార్యం అనుకున్నప్పుడు పక్క సంఖ్య నుంచి ఓ అంకెను అప్పు తీసుకోవడం స్వార్థం అనేకంటే వాస్తవం అంటే బావుంటుంది.

ఆ ఫార్ములా జీవితానికి అన్వయిస్తే!?



# సరిసంఖ్య


–చిత్తూరి కోటేశ్వర రావు I.P.S.


***

రమాదేవి కనిపించినంతసేపూ ఆమె వెనకాతలే అతడి చూపులు. ప్రతీ కదలికలోనూ అతనికేవో కొత్తదనాలు కనిపిస్తున్నాయి; మనసులో మత్తెక్కిస్తున్నాయి. అతడి ప్రవర్తన చూస్తుంటే – ఇంక రేపనేది లేదేమో ఈ ప్రపంచానికి; రేపనే రోజున ఈమె కనిపించదేమో! అన్నట్టు వుంది.

గురువు దైవంతో సమానమంటారు. కాని ఈ గురువులో ఆ వికారం ఎందుకు పుట్టిందో రీసెర్చి స్కాలర్ రమాదేవికి అర్థం కాలేదు.

ఆమె మౌనం వెనుక ప్రజ్వరిల్లుతున్న బడబాగ్నిని అతను గమనించాడు. ఆమెముఖంలో రంగులుమారడం, కళ్ళలో ఎర్రజీర ఏర్పడడం చూసిన అతను అణుమాత్రం కూడా కలవరపడలేదు.

"సారీ మాష్టారూ, మీ ఫార్ములా లెక్కలకి వుపయోగిస్తే సరిపోతుందేమోగాని జీవితాన్ని లెక్కలతో పోల్చడం సముచితంగా కనిపించడం లేదు. అంతేకాదు–మీ కోరిక, ఆలోచన కూడా అసమంజసంగా వున్నాయి. నన్నీ కోరిక కోరడానికి మీకెలా మనసొప్పిందో నాకర్థం కావడం లేదు మాష్టారు. దయచేసి ఈ ప్రస్తావన ఇంకెప్పుడూ నా దగ్గర తీసుకు రావొద్దు. మీరు మరో మారు ప్రయత్నించినా, అసలు ఆ ప్రస్తావన తీసుకు వచ్చినా నేను రీసెర్చికి గుడ్‌బాయ్ చెప్పి వెళ్ళి

బహుమతులు అందజేస్తున్నవారు;


YOU JUST CAN'T DIGEST UNLESS YOU MIX 'N' GRIND



KINETIC
KITCHEN MACHINE



**Highlights**

★ 450 Watts ★ Motor-ISI Standards
★ Blades and Jars of top grade Stainless Steel
★ Double Locking System ★ Overload Protection
★ 3 Jars for different operations

**Marketed by**
KINETIC MARKETING ASSOCIATES
7-148/2, Nagendra Nagar, Habsiguda,
Hyderabad-500 007. Phone: 852997

PRASAD & RK


పోవాల్సి వస్తుందని గుర్తుంచుకోండి..." హెచ్చరికగా అని గిర్రున వెనుదిరిగింది రమాదేవి. అలా తిరగడంతో పొడవాటి ఆమె వాల్జడ నల్లతాచులా ఆమెగుండెలమీదుగా పరుచుకుంది. అతడి మొహంలో మత్తు ఎగిరిపోయింది. అతడు – ప్రొఫెసర్ రామతీర్థ!

***

ఆమె రంగు నలుపు – శరీరమంతా కరిమబ్బు చుట్టినట్టు!

ఆ నలుపులోకూడా ఓ మెరుపువుంది.

జుత్తును రెండు పాయలు చేసి విశృంఖలంగా ముందుకు వదిలేసింది. ఆ పాయలు ఆమె వక్షోజాల నంటి ఎత్తయిన సైకత స్థలాల మీంచి పొర్లుతోన్న సెలయేరును గుర్తు చేస్తున్నాయి. నడుము నయగారాలు పోతోంటే పక్షిలా దృఢంగా వుంది; పుప్పొడి రేణువులా సుకుమారంగానూ వుంది. ఆమె శరీరం నుండి గమ్మత్తయిన వాసన వస్తోంది.

ఆమె – జలజ; కోటయ్య భార్య.

అప్పుడు రాత్రి పది అయి వుంటుంది. కోటయ్య గుర్రుపెట్టి నిద్ర పోతున్నాడు. జలజకి ఆ చప్పుడుతో అప్పడప్పుడే వస్తున్న కాస్తంత నిద్ర కూడా ఎగిరిపోయింది. కోపంగా భర్తకేసి చూసింది.

"ఈయన చేసిన ఘనకార్యానికి నిద్ర ఒకటి తక్కువయింది" – గొణుక్కుంది.

అంతకు ముందే భార్యను దగ్గరకు తీసుకున్నాడు కోటయ్య. జాకెట్టు హుక్స్ తీశాడు.; బ్రాని లోలంగాని విప్పేసాడు. ఆ తరువాత సమ్మెట పోటులా – కాసేపు – అంతే!! అంతా మెకానికల్‌గా జరిగిపోయింది. పొలం నుంచి తిరిగివచ్చే సరికి రోజూ ఎనిమిది అవుతుంది. వేణ్ణీళ్ళ కాగు దింపుతారు. స్నానం చేసి వచ్చే లోపల అన్నం కుండ దింపుతారు. పొగలు కక్కుతున్న అన్నం వడ్డిస్తుంది జలజ. సుష్టుగా భోంచేసి మరుసటి రోజున పని ముఖమేమిటో చూసుకుంటాడు. తరువాత మంచం ఎక్కుతాడు. అప్పటికి ఇల్లంతా సర్దుకుని వస్తుంది జలజ. నిద్ర రావడానికిగాను భార్యని దగ్గరకు తీసుకుంటాడు.

– ఇది రోజూ జరిగేదే.

నాగాలేకుండా భార్యతో కాపురం చేస్తున్నా జలజకి కడుపు ఎందుకు పండలేదో కోటయ్యకి అంతు పట్టలేదు. ఆ విషయమై ఆలోచించే సమయం కూడా అతడికి లేదు.

ఆపాటి నాగరికత జలజకి లేదు.

జలజకి నిద్ర రాలేదు. 'అతను మాత్రం హాయిగా ...' నిట్టూర్చింది.

ఆ గదిలో ఉక్కగా అన్పించి లేచింది. కిటికీ తలుపులు తెరిచింది.

బయట వెన్నెల మల్లెలను వెదజల్లుతోంది. చల్లని వెన్నెలగాలి వంటిని తాకి గిలిగింతలు పెడుతోంది. హృదయంలో ప్రేమ రక్తం పొంగు కొచ్చింది. వెచ్చని ఆవిరి ముఖం మీద కొట్టినట్టయింది. కోర్కెతో కాలిపోతోంది. భర్తతో కలిసి ఆ వెన్నెల్లో కూర్చోవాలని; కులకాలని గుండె కువ కువ లాడింది. కాని అత్తమామలు వసారాలో తొంగుని వున్నారు. భర్తేమో ఆదమరచి నిద్రపోతున్నాడు.

ఏడుపొచ్చింది – ఏడ్చేసింది. తాను పొగిలి పొగిలి ఏడుస్తున్నా భర్త అనేవాడు పట్టించుకోకుండా మొద్దులా నిద్రపోవడం చూసి మరీ మరీ ఏడ్చింది. ఏడుపు బయటకు వినిపించకుండా

***

బాత్‌రూం తలుపేసుకుంది రమాదేవి. లైటు వెల్తురులో క్షణం పాటు అద్దంలో చూసుకుంటే తన ముఖం తనకే ముద్దు వచ్చేలా వుంది.

చీరని విప్పి తీగ మీద వేసింది. బ్లౌజ్ హుక్స్ తీసేసింది. బ్రా, లంగాలో తనకితనే లవ్లీగా అనిపిస్తోంది.

చెంబుతో నీళ్ళుతీసి భుజం మీదుగా ఒంపుకుంది. ఎత్తయిన గుండెల మీంచి ఒయ్యారంగా జారిపడినాయి నీళ్ళు. శంఖం లాంటి కంఠం మీంచి యెదలోయల మధ్యసాగి పల్చటి పొట్ట మీద సుళ్ళు తిరిగి బొడ్డుమీద నాలుగు చుక్కలు ముద్దులాడి పచ్చగా మెరుస్తూన్న తొడల మీదగా జారిపోతున్నాయి.

శాండల్ ఆయిల్ వాసన మత్తుగా నాసికా పుటాలకు సోకుతోంది. పొడవాటి నల్లటి కురులు వీపుమీద దట్టంగా పరుచుకుని అతుక్కుపోయినయ్...

మనసంతా దూదిపింజలా డ్రీమీగా వుంది. కళ్ళు కలల బరువుతో తేలిపోతున్నాయి.

తన ఆలోచనకి తనే సిగ్గుపడింది.

తానిప్పుడు పదహారేళ్ళ భామామణి కాదు; కన్నెపిల్ల అంతకన్నా కాదు. తానిప్పుడు బాధ్యతగల వ్యక్తి... యూనివర్సిటి ప్రొఫెసర్... తాను కాలేజీలో చదివే రోజులలో, లెక్చరర్‌గా జాబ్ చేస్తున్నప్పుడు... స్కాలర్‌గా చేరినప్పుడు కూడా స్టూడెంట్స్, లెక్చరర్స్ మాత్రమే కాదు తన ప్రొఫెసర్ కూడా చొంగ కార్చుకుంటూ తనవేపే చూసేవాడు. అందర్నీ ఆకర్షించిన తాను భర్త దృష్టిని ఎందుకు ఆకట్టుకోలేకపోతోంది? భర్త అంటే తాను ప్రేమించి పెళ్ళిచేసుకున్నవాడు కాదు.. మరెవరు?

– గతం కళ్ళ ముందు మెదిలింది.

తను కాలేజీలో చదువుకునే రోజులలో సహ విద్యార్థులు మొదలు అధ్యాపకుల వరకు తన అందచందాలు చూస్తూ గుటకలు వేశారే తప్ప సాహసించి ఎవ్వరూ ముందడుగు వేయలేదు.

లేబ్ అసిస్టెంట్ అప్పారావు తనని తినేసేట్టు చూశాడే తప్ప పెదవి విప్పి ఒక్కమాట కూడా మాట్లాడలేదు. అతను తనని చూస్తూ ఆ మైకంలో ఎదురుగా ఏం వస్తూందో గ్రహించకుండా చివరికి సిటీ బస్సు కిందపడి ఆరు నెలలు ఆస్పత్రి పాలయినప్పుడు కూడా "అయ్యో పాపం అప్పారావు" అని జాలిపడలేదు తను. పై పెచ్చు సరిగ్గా అప్పటి నుంచే ఈ పురుష జాతిమీద చులకన భావం కలిగింది.

పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి లెక్చరర్ ఉద్యోగం సంపాదించింది. అప్పుడే కఠోర నిర్ణయం తీసుకుంది. కాలేజీ పిల్లలకు పాఠాలు చెబుతూ తన శేష జీవితాన్ని విజ్ఞానాన్ని పంచి ఇవ్వడానికే అంకితం చేయాలని!

కాని ఆమె అనుకున్నట్టు జరగలేదు. తండ్రి చనిపోవడంతో తనని, తన తల్లిని చేరదీసిన మేనమామ తన బాధ్యత వదిలించుకోవడానికి పెళ్ళి ప్రయత్నాలు చేశాడు. తను పెళ్ళికి అయిష్టంగా వుండడం గమనించి తన తల్లి ద్వారా వత్తిడి తీసుకువచ్చాడు.

ఉద్యోగం లేకపోయినా గోపాలం చదువు, రూపం చూసి జీవితంలో రాజీపడింది. నెల తిరక్కుండానే పెళ్ళి జరిగింది.

పెళ్ళి అయిన వెంటనే తన ఇంటికి తమ్ముళ్ళు, చెల్లెళ్ళతో వచ్చిన గోపాలరావు అత్తగార్ని ఆ ఇంటి నుంచి బయటకు పంపేదాకా వూరుకోలేదు.

గోపాలరావుది ఒకటో తారీఖు ప్రేమ. అంటే ఆ రోజు ఎనలేని ప్రేమ ఒలకబోస్తాడు. కారణం ఆ రోజు తనకి జీతం వస్తుంది. ఆ ప్రేమే చాలనుకుని జీవితంతో రాజీపడడం నేర్చుకుంది రమ.

తానూ ఓ బిడ్డకు తల్లి కావాలన్న ఆనందాన్ని గోపాలరావు మొగ్గలోనే తుంచేశాడు. తన బాధ్యతలను గుర్తుచేశాడు. ఇక ఈ జీవితంలో తనకంటూ ఏమీ మిగలదని తొందరగానే గ్రహించింది. అలాగని నిరాశ చెందక జులాయిగా తిరిగే మరుదులని సక్రమ మార్గంలో పెట్టాలని నిర్ణయించుకుంది. ఉదయం, సాయంత్రం వాళ్ళని కూర్చోబెట్టి చదివించింది.

పెద్ద ఆడబడుచుకి తన తల్లి పేర మిగిలి వున్న ఎకరం పొలాన్ని అమ్మి పెళ్ళి చేసింది.

కాలచక్రంలో మరో అయిదేళ్ళు గడిచాయి. మరుదులు ఇద్దరూ ఇంజనీర్లు అయ్యారు. గోపాలరావుకి కొత్త కొత్త అలవాట్లు అబ్బాయి, ఉద్యోగం రాలేదుగాని! మరుదులు ఉద్యోగాల్లో చేరి తమ బ్రతుకులు తాము చూసుకున్నారు. ఆడబిడ్డల పెళ్ళికి అయిన అప్పులు మాత్రం మిగిలాయి.

జీవితంలో ఒక చెడు జరిగినా, ఒక మంచి జరిగినా ఆ రోజుని మనిషి తన జీవిత కాలంలో మరచిపోవడం జరగదు.

ఆ రోజు తనకి ఇంకా గుర్తుంది.

గోపాలరావు పగటి పూటే తప్ప తాగి వచ్చాడు. ట్యూషన్‌కి వచ్చిన విద్యార్థినుల ముందు తన మీద ధ్వజమెత్తాడు. ఆ పైన చేయి


## 10% డిస్కౌంట్



కైనెటిక్ ఎయిర్ కూలర్

కైనెటిక్ ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషీన్లు, కిచెన్ మెషీన్ల కొనుగోలుపై 10 శాతం తగ్గింపు పొందండి !

పాఠకుని పేరు :.......................................

పూర్తి చిరునామా :.......................................

.......................................................

మీ దగ్గరలోని కైనెటిక్ డీలర్‌కి ఈ కూపన్ అందజేయండి



కైనెటిక్ వాషింగ్ మెషీన్

ప్రత్యేక సూచన : ఈ కూపన్ వినియోగించుకున్న ప్రతి 25 మందిలో ఒకరికి లక్కీడిప్ ద్వారా కైనెటిక్ కంపెనీ నుండి సర్‌ప్రైజ్ గిఫ్ట్ అందజేయబడుతుంది. కనుక మీ పూర్తి చిరునామా మరువవద్దు.

చేసుకోవడం – అంతా క్షణాలలో జరిగి పోయింది.

తనూ తట్టుకోలేక పోయింది. అప్పటి వరకు తనలో వున్న ఓరిమి నశించింది. నిస్సత్తువ, అసహాయత, బేలతనం ఒక్కసారిగా తిరగబడ్డాయి. గోపాలరావు మరోమారు తన మీద చేయి ఎత్తేలోపే అతని చెంప ఛెళ్ళుమనిపించింది.

ఊహించని ఆ పరిణామానికి అతను మొదట ఖంగుతిన్నా పరిస్థితి చేయి జారిందని గమనించి వెళ్ళిపోయాడు.

విద్యార్థినులంతా నివ్వెర బోయారు.

***

"రేయ్ కోటయ్యా.. తిరుణాల దగ్గర పడుతుందన్న యావ ఏమైనా వుందా, లేక నీ పొలం పనులేనా?" కోడెలకి ఉలవలు వేస్తున్న కొడుకుని కేకలేస్తోంది వెంకట నరసమ్మ.

చావిట్లోని మాటలు వంట ఇంట్లోకి వినిపిస్తూనే వున్నాయి.

"ఈ ఏడాది మీ అయ్య రాలేను అంటున్నాడు.. నువ్వూ అమ్మాయే కొండకి ఎల్లాలి" గుర్తు చేసింది కొడుక్కి!

కొండకి వెళ్తే పిల్లలు పుడతారని ఆమె నమ్మకం. తనకి పెళ్ళయి ఏడేళ్ళయింది. ఇంత వరకూ పిల్లలు లేరు అని తన పుట్టింటివారి బెంగ. కాని అత్తింట ఆ చప్పుడేమీ లేదు. తన అత్తగారికి పెళ్ళయిన పదేళ్ళకి తన భర్త కడుపున పడ్డాడట! అదంతా కోటప్ప చలవేనని ఆమె నమ్మకం. అందుకే కొడుక్కి 'కోటయ్య' అని పేరు పెట్టింది. తననీ ఆ కోటయ్య కనికరిస్తాడనే అత్తగారి నమ్మకం. తన కడుపునా ఓ నలుసు పుడుతుందన్న ఆశతో కొంత, తనకి బిడ్డ పుట్టాడన్న భక్తితో మరి కొంత ప్రతి ఏడూ కొండకి వెంట బెట్టుకుని తీసికెళ్తూనే వుంది. ఈ మధ్య మావగారి ఒళ్ళు చెడింది. అందుకే అత్తగారు ప్రయాణం పెట్టుకోవడంలేదు.

***

అమెరికాలో ప్రతివ్యక్తీ రెండో వ్యక్తికి కొత్తవాడే. ఏళ్ళ తరబడి పక్క పక్క ఇళ్ళలో వుంటున్నా మాట్లాడుకోరు. అలాగే ఇంగ్లాండులో! ఒకే బస్‌స్టాపులో రోజూ బస్సెక్కుతున్నా – ఒకే బస్‌లో ప్రయాణం చేస్తున్నా అనవసరంగా మాట్లాడుకోరు; పరిచయం చేసుకోరు.

యూనివర్శిటీ – ప్రొఫెసర్స్ క్వార్టర్స్‌కి వచ్చిన తర్వాత ప్రొఫెసర్ రమాదేవి పరిస్థితీ అలాగే వుంది.

పెళ్ళికి ముందు అమ్మ వుండేది తోడుగా. పెళ్ళయిన తర్వాత భర్త – అతడి తమ్ముళ్ళు, చెల్లెళ్ళు.

మరుదుల చదువులకి – ఆడపడుచుల పెళ్ళిళ్ళకు అయిన బాకీలు తీర్చడానికి ట్యూషన్లు. కాలమనేది తెలియకుండా గడచిపోయింది. ఇప్పుడు కాలం గడవని తనం. రోజూ మార్నింగ్ వాక్‌కి వెళ్తుంది. ఆరోగ్యం కోసం కొంత – టైమ్ కిల్ చేయడానికి మరికొంత.

తనతో పక్క క్వార్టర్స్‌లోని హౌస్ వైవ్స్ మాట్లాడరు. కారణం – తాను వర్కింగ్ లేడీ. అంతకు మించి ప్రొఫెసర్.

తన తోటి ప్రొఫెసర్స్ కూడా మాట్లాడరు. వారు మాట్లాడక పోవడం కాదు, తానే అవకాశం ఇవ్వదు. కారణం – తన భర్త.

తన భర్త అంటే తనకి చాలా అసహ్యం. తన మీద చేయి చేసుకున్నందుకు కొంత; తానుచాచి చెంప మీద కొట్టినా పాత చీరలా తననే అంటి పెట్టుకున్నందుకు మరికొంత. పై చదువులు చదివినా అభిమానం, వ్యక్తిత్వం వదిలిపెట్టి తన మీద ఆధారపడి బ్రతుకుతున్న మగవాడంటే ఏ ఆడదానికి గౌరవం వుంటుంది? పై పెచ్చు వ్యసనపరుడు. అన్నింటినీ మించి ఇటీవల షుగర్ కూడా బయటపడింది.

తాను తోటి ప్రొఫెసర్స్‌తో మాట్లాడితే ఎక్కడ వారు తన భర్త ప్రస్తావన తీసుకు వస్తారో అని వార్ని వుంచవలసినంత దూరాన వుంచుతోంది.

అయితే జీవితంలో ఒంటరితనం ఎంత భయంకరమయిందో అనుభవంలోకి వస్తోంది. తోడు కోసం తపిస్తోంది. ఆ తోడు – తన భర్త గోపాలరావు కాదు–

తనకో బిడ్డ కావాలి. ఆ బిడ్డ కోసం ఓ మగతోడు వెతుక్కోవాలి.

గోపాలరావుకి షుగర్ కంప్లెయింట్‌వుంది. ఈ చక్కెర వ్యాధి వంశ పారంపర్యంగా రావచ్చు. అంతకు మించి మనిషి మందుభాగ్యుడే కాదు, మందభాగ్యుడు కూడా; అటువంటి వాడి వలన తనకు కలిగే సంతానం కూడా తెలివి గలవాళ్ళు కావడానికి అవకాశాలు తక్కువ.

పెళ్ళయిన కొత్తలో – కుటుంబ ఆర్థిక అవసరాల దృష్ట్యా, ఫ్యామిలీ ప్లానింగ్ ఫాలో అయింది. ఆ తర్వాత భర్త పట్ల ఏర్పడిన జుగుప్స వల్ల ఇంత కాలం ఆ పరిస్థితి రాలేదు. ఇప్పడయినా పిల్లల కోసమే అతణ్ని భరించాలి. మనస్సు చంపుకుని అతడి పక్కకు చేరినా, షుగర్ కంప్లెయింట్ వున్న అతడి వలన తనకి సంతానం కలుగుతుందా? లేటు వయస్సులో కలిగే ఆ సంతానం కూడా మందమతి అయితే? జెనెటిక్ థీరీ వలన అందుకే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

– ప్రొఫెసర్ రమాదేవి ఆలోచనలు అక్కడే ఆగిపోయాయి.

***

శివరాత్రి రెండు రోజులు వున్నదనగావే ఇంటిదగ్గర హడావిడి మొదలయింది. జలజ కడుపు పండితే ప్రభ కట్టుకుని వస్తావని అత్తగారు ధూపమేసి మరీ మొక్కింది. రేపే శివరాత్రి అనగా భార్యాభర్తలు ఇద్దరూ బండిలో బయల్దేరారు. గతంలో అయితే నలుగురు వెళ్ళేవారు.

బండికి క్రరి ఎద్దుని – బట్టతల ఎద్దుని కట్టారు. ఈ జత అయితే టపాకాయలు పేల్చినా బెదరవు; మొరాయించవు. తొట్లో చిన పాలేరు. బండి మీద పచ్చగడ్డి పరుపులా పరిచి మీద చాపవేశారు. తిరుణాలలో ఎడ్లకి ఆ పచ్చగడ్డి. తమ కోసం ఆవడలు, పులిహోర, దద్ధోజనం, చక్కిడాలు సర్దింది. వెళ్ళి రావడానికి మూడ్రోజులు పడ్తుంది. అందువల్ల తిరుణాలలో వంట చేసుకోవడానికి వీలుగా అవసరమయినవన్నీ కొద్ది కొద్దిగా సర్ది బండిలో పెట్టింది.

ఎడ్లని కడిగి గులాములు కొట్టి గంటల పట్టెడలు పెట్టారు. బండి కోటప్ప కొండకి బయల్దేరింది. ఎప్పుడూ పొలం పనుల హడావిడి పడే భర్తతో ఓ మూడ్రోజులు – ప్రశాంతంగా, హాయిగా, ఆహ్లాదకరంగా గడపొచ్చు. పెళ్లయిన కొత్తలో ఇలా గడిపారు. ఇప్పుడు మళ్ళీ ...

బండిలో వంట సామాను కూడా వుండటంతో భార్యాభర్తలు ఇరుకు ఇరుకుగా కూర్చున్నారు. బండి డొంక రోడ్డు పట్టడంతో కుదుపుతోంది. బండిలోని జలజకి ఆ అనుభవమూ కొత్తగా వుంది – పులకింతగా వుంది.

** ** **

ప్రొఫెసర్ రమాదేవి ఓ నిర్ణయానికి వచ్చింది.

జీవితంలో తనకి తోడు కావాలి.

ఆ తోడు తన బిడ్డ కావాలి.

అందం – ఆరోగ్యం – అంతకుమించి తెలివితేటలున్న బిడ్డ కావాలి. షుగర్ పేషెంట్ అయిన భర్త వలన తనకి బిడ్డలు కలగకపోవచ్చు. పైపెచ్చు ఆత్మాభిమానం – వ్యక్తిత్వంలేని అటువంటి డల్- హెడెడ్ వాడి ద్వారా తాను బిడ్డని కనడమా? వాణ్ణి తాను పోషిస్తోంది. కనుక తనకు పుట్టిన బిడ్డకు తండ్రిగా కూడా అతడు బతకాల్సిందే. పెళ్ళాం చేతి దెబ్బను తుడిచేసుకుని బతుకుతున్న అతడు దీనినీ తుడిచేసుకొని బతుకుతాడు. అయితే సందేహం లేదు. ఇప్పుడు అసలు సమస్య – తాను కోరుకుంటున్న బిడ్డకి అసలు తండ్రి ఎవరు?

తెలివి తేటలు - అందం - ఆరోగ్యం వున్న వ్యక్తి కావాలి. తన కోసం ప్రొఫెసర్ రామతీర్థ - మరెందరో ప్రయత్నించారు. అయితే అది గతం. ఇప్పుడు వారంతా వయోవృద్ధులు. వారి వలన ఇప్పుడు తనకి సంతానం కలగకపోవచ్చు. కలిగినా పరిపూర్ణ ఆరోగ్యవంతుడు కాకపోవచ్చు. ఇప్పుడెలా?

ఆమె సమస్య మొదటికొచ్చింది.

** ** **

క్రింద పచ్చిగడ్డి పడక. పైన ఈతాకుల చాప. ఆకాశాన నిండు చందమామ. డొంకకి ఇరువైపులా ఉల్లిమడులు - తెల్లని పూలతో! ఆ నిశ్శబ్ద నిశీధిలో కోడెల మెడలోని గంటల చప్పుడు! వీటన్నిటినీ మించి సరసన భర్త. తొట్లోని పాలేరు చూపంతా ముందున్న డొంకమీదే వుంది. పగ్గాలు వదిలేసి రెండు చేతుల్తో రెండు కోడెల్ని అదిలిస్తూ సవారు తీయిస్తున్నాడు. బండిలో తామిద్దరే.

ఉల్లిమడులు దూరమవుతున్నాయి. మల్లెలూ, సన్నజాజులూ కలగలిసిన వింతైన వాసన అలలు అలలుగా గాలిమీద తేలి వస్తోంది.

అంటే పూలతోటలు మొదలయ్యాయన్నమాట!

పూలతోటల్ని - ఆ సౌరభాన్ని చూడగానే తొలిరాత్రి గుర్తొచ్చింది - బోంబేడయింగ్ బెడ్‌షీట్, వాటి మీద చల్లిన మల్లెపూలు - పక్కనే స్టూల్ మీద పళ్ళూ పాలూ ... పళ్ళెంలో స్వీట్లూ... స్టాండ్‌కి అగరబత్తీ ... ఘుమఘుమలతో!

తీయని కోరిక... వెచ్చగా సలుపుతూ!

అప్పుడు జరిగిందిది. "రేయ్ చిన్నోడా... కోడెల్ని అదిలించేది అలాగేనట్రా? రా వెనక్కి..." అంటూ లేచి తొట్టిలోకి వెళ్ళాడు కోటయ్య. చిన పాలేరు వెనక్కి వచ్చాడు.

ఒక్కసారిగా పాతాళంలోకి తోసేసినట్టయింది. పాలేరుకి తగలకుండా జాగ్రత్తగా ముడుచుకుని కూర్చుంది - కోర్కెల్ని అణచుకుంటూ! నిద్రపోతున్న దానిలా కళ్ళు మూసుకుంది.

** ** **

"ఆడదాని జీవితం సరి సంఖ్య లాంటిది. అది పొరపాటునో గ్రహపాటునో బేసి సంఖ్య అయితే పక్క సంఖ్య నుంచి 'ఒకటి' అంకెను అప్పు తెచ్చుకోవడంలో తప్పలేదు" - అన్న ప్రొఫెసర్ రామతీర్థ మాటలతో ఏకీభవించింది రమాదేవి. స్పెర్మ్ బ్యాంక్‌కి వెళ్ళింది. దోనార్ పేరు చిరునామా మినహా అతడి వివరాలన్నీ అక్కడ వున్నాయి. అంటే - అతడి వంశంలో ఎవరికైనా దీర్ఘరోగాలు వున్నదీ లేనిదీ, ఆ వంశంలోని వారి ప్రతిభా సంపత్తులు, స్పెర్మ్ డొనేట్ చేసిన వ్యక్తి విద్యార్హతలు, అతడి ఫిజికల్ ఫిట్‌నెస్, రూపలావణ్యాలు ఎట్సెట్రా ఎట్సెట్రా... ఆమె సమస్యకి పరిష్కారం దొరికింది.

** ** **

అంతటా సందడి... ఎక్కడెక్కడి నుంచో ప్రభలు తరలివచ్చాయి. తలపాగా చుట్టుకున్న వ్యక్తి ప్రభ ఎత్తు చూడటానికి తలెత్తితే - తలపాగా ఊడి క్రిందపడేట్టు వున్నాయి; అంత ఎత్తున!

ఏటవాలుగా వున్న కోటప్పకొండ ఎక్కలేక "చేదుకో కోటయ్యా - చేదుకో" అని గొంతెత్తి పిలుస్తున్నారు భక్తులు.

ఈ నేపథ్యంలో - జనసమ్మర్దానికి కొద్దిగా దూరంగా బండిని దింపాడు కోటయ్య.

"ఇదిగో నిన్నే... తొందరగా నదిలో మునిగిరా, ఈలోపు గిత్తలకి నీళ్ళుపెట్టి - గడ్డేసి నేను కొత్తరేవుకివెళ్ళొస్తాను ఆడవాళ్ళు పాత రేవులో మునుగుతారు" అని భార్యకి పని పురమాయించి తన పనిలో నిమగ్నమయ్యాడు కోటయ్య. నదిలో వదలడానికి పసుపు, కుంకుమ, పళ్ళు, పూలు తీసుకొని బయల్దేరింది.

చలి.. అందునా తలారా స్నానం ... పైనెచ్చు తడిచీర మార్చుకోవడానికి పొడిబట్ట తెచ్చుకోలేదు.

ఏట్లో మునిగి వడివడిగా ఒడ్డెక్కింది. డొంక రోడ్డున గాక పొలాలకి అడ్డుపడి నడుస్తోంది- తొందరగా వెళ్ళాలని! అలా నడుస్తున్న ఆమె హఠాత్తుగా ఆగిపోయింది. పెనవేసుకున్న నాగుల్లా ఓ జంట - సృష్టికార్యంలో!!

సిగ్గుపడింది జలజ. తనవల్ల వారికి అంతరాయం కలుగుతుందేమోనని నెమ్మదిగా చడి చేయకుండా తప్పుకుంది.

నడుస్తున్నదనేగాని గుండె గుబులుగా వుంది... సంబరంగా వుంది... గమ్మత్తుగావుంది... టెన్షన్‌గా వుంది. తీయగా సలుపుతోంది. కాళ్ళు కదలకుండా వున్నాయి. నిజంగా కోరిక ఇంత తియ్యగా వుంటుందా? ఇంత వెచ్చగా సలుపుతుందా? - అన్న అనుమానం కూడా వచ్చింది. అంతలో ఎవరిదో చేయి తనని చుట్టేసింది. 'ఆడా? మగా? ఎవరది?' అని తేరపార చూసేలోపే రెండు చేతుల్నీ భుజం మీద వేశాడు. ఒళ్ళు జల్లుమంది. తనవైపుకు తిప్పుకున్నాడు. మెడ వెనుక అతని ఊపిరి వెచ్చగా సాగుతోంది. నడుము చుట్టూ బిగుసుకున్న చేయి మెల్లిమెల్లిగా పైపైకి జరుగుతోంది. ఎత్తయిన గుండెలమీదగా ... ఒక్క ఊపులో మీదికి లాక్కున్నాడు. బోర్లాపడిందతని గుండెలమీద. గోముగా కళ్ళలోకి చూస్తూ రెండు చేతులనీ భుజాలమీద వేసి ముఖాన్ని దగ్గరగా చేశాడు. పెదాలని అందుకున్నాడు. ఎప్పుడో అతడ్ని ప్రతిఘటించే శక్తిని కోల్పోయిన ఆమె పరవశంగా కళ్ళు మూసుకుంది, చేతులు చాచి. నడుముచుట్టూ చేతులు బిగించి బిగియారా కౌగిలించుకుంది. ఎర్రటి పెదాలమీద లిపిలేని సంతకం చేస్తున్న అతడికి డబల్ స్ట్రిప్ బ్రాలో బంధించిన ఆమె సొగసుల్ని చూడగానే రక్తం పిచ్చిగా పరుగులు తీసింది.

స్వర్గారోహణ పర్వంలో మెట్లెక్కసాగింది!

## * దేవుళ్ళకి మొక్కుకుంటే/ముడుపు కడితే పిల్లలు పుడతారా?

## * ఉపవాసాలు - ప్రాణాచారాలతో కోరికలు తీర్తాయా?

## ఈ ప్రశ్నలకు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి వివరణ:

* బాబాల ఆశీర్వాదాలు/మొక్కుబడులు/జాతర్ల వలన పిల్లలు పుడతారా? అంటే సైన్సుకి అతీతమయింది - అనే చెప్పాలి. ఎందుకంటే స్త్రీ, పురుష జీవకణాల కలయిక లేకుండా పిల్లలు పుట్టడం అసంభవం! అయితే తీర్థయాత్రల వలన/ప్రాణాచారాల వలన కొందరికి పిల్లలు కలిగిన/వ్యాధులు తగ్గిన దృష్టాంతాలున్నాయి.

మనం తీర్థయాత్రల్ని/ఉపవాసాల్ని మూఢనమ్మకాలుగా/ఆచారాలుగా కొట్టి పారేస్తున్నాం. వాటి వెనుక వున్న సైంటిఫిక్ రీజనింగ్‌ని తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. వాటి వెనుకా సైన్సు - సెన్సు వున్నాయి.

* మానసిక ఆందోళనకు గురయినప్పుడు స్త్రీలలో అండం విడుదల; పురుషులలో పురుష జీవకణాల ఉత్పత్తి సరిగా జరగదు. ఫలితంగా పిల్లలు పుట్టరు.

సెక్స్ అనేది రెండు కండరాల రాపిడి కాదు. 'సైకలాజికల్ - ఫిజికల్ - ఎమోషనల్' యాక్ట్

ఇది "ఫ్రీ ప్లే - ప్లే - పోస్టు ప్లే" అనే మూడు అంకాల నాటకం.

భార్యాభర్తల మధ్య సరైన అవగాహన అవసరం: ఆహ్లాదకరమైన వాతావరణంలో సంగమం అవసరం. మాటలతో - చూపులతో - చేతలతో భాగస్వామిని ఉత్తేజపరచడం చాలా అవసరం. అప్పుడే 'భావప్రాప్తి' కలుగుతుంది. అప్పుడే మానసికానందం చేకూరుతుంది.

దీనికోసమే "హనీమూన్", "ఔటింగ్", "వీకెండ్" అని చదువుకున్న వాళ్ళు పేరు పెట్టారు.

పూర్వకాలంలో ఈ హోటల్స్ లేవు. సత్రాలు వుండేవి. ఈ సత్రాలు ప్రసిద్ధ దేవాలయాలు, పుణ్యక్షేత్రాల వద్ద వుండేవి. తీర్థయాత్రల పేరుతో జరిగే ప్రయాణాల్ని హనీమూన్ గా/వీకెండ్‌గా/ ఔటింగ్‌గా చెప్పుకోవచ్చు. ఇంటి నుంచి బయటకు రావడంతో కొంతవరకు మెంటల్ డైవర్షన్ వస్తుంది; టెన్షన్ తగ్గుతుంది. టెన్షన్ వలన ఎగ్/స్పెర్మ్ సరిగా విడుదల కానివారి సమస్య

# డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి

M.D. (PSYCH.), D.P.M. (NIMHANS), F.I.P.S.
**PSYCHIATRIST**

VISHNUVARDHANARAO STREET, SURYARAOPET,
VIJAYAWADA – 520 002.




పరిష్కారమవుతుంది.

ఉమ్మడి కుటుంబాలలో మరుగు తక్కువ. పగలు పడకగది తలుపేసుకోవడానికి అవకాశం వుండదు; భార్యాభర్తలు తాపీగా కూర్చుని కబుర్లు చెప్పకునే సమయమూ వుండదు; అందరూ పడుకునేవరకు తలుపులు బిడాయించగూడదు!

అటువంటి ఉమ్మడి కుటుంబాలలోని వారు తీర్థయాత్రలకి, జాతర్లకి వెళ్ళినప్పడు కావలసినంత సమయం – ఏకాంతం!

పైపెచ్చు – కొత్త ప్రదేశాలు, కొత్త వ్యక్తుల మధ్య వున్నప్పుడు భార్యాభర్తలకి ఒకరి అవసరం మరొకరికి ఎక్కువగా ఏర్పడుతుంది. అవసరాలు వ్యక్తుల్ని దగ్గరకు చేరుస్తాయి. పుట్టి పెరిగిన చోటే వుండటం వలన సిగ్గు – బిడియం – సంకుచితత్వం – ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు పెరుగుతాయి. యాత్రల వలన భిన్న ప్రపంచాన్ని – భిన్న వ్యక్తుల్ని – భిన్న మనస్తత్వాల్ని – భిన్న పరిస్థితుల్ని అధ్యయనం చేసే అవకాశం లభిస్తుంది. దీనివలన సోషల్ ఇంటరాక్షన్, కమ్యూనికేషన్ పెరుగుతాయి. సిగ్గు – బిడియం – ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు తగ్గిపోయి నలుగురిలో ఫ్రీగా మెదిలే స్వభావం ఏర్పడుతుంది. మనసులో పేరుకుపోయిన టెన్షన్‌కి/ సమస్యలకి ఔట్‌లెట్ ఏర్పడుతుంది. పుణ్యక్షేత్రాలు, యాత్రాస్థలాలు ఆహ్లాదకరమైన ప్రదేశాలలోనే వుంటాయని గుర్తుంచుకోండి.

* షుగర్ – బి.పి. – స్థూలకాయం వున్నవారికి సహజంగానే సెక్స్ సామర్థ్యం తక్కువగా వుంటుంది. దేవాలయాలు సామాన్యంగా కొండలమీద, నదీ తీరాలలో వుంటాయి. కొండలు ఎక్కి దిగడం; మైళ్ళ కొద్దీ తిరగడం వలన షుగర్ కంట్రోల్ అవుతుంది; సెక్స్ సామర్థ్యం పెరుగుతుంది. కండరాలు, నరాలు, రక్తప్రసారం బాగా పనిచేసి శరీరంలో పేరుకుపోయిన బద్ధకాన్ని – నీరసాన్ని వదలగొడ్తాయి. బాడీ, మైండ్ రెండూ ఆక్టివేట్ అవుతాయి. పట్టణాలలో మార్నింగ్‌వాక్/జాగింగ్ వలన చేకూరే ప్రయోజనం కాలినడకన గుళ్ళు గోపురాలకు వెళ్ళడం వలన సిద్ధిస్తుంది.

* ఉపవాసాలు: ప్రతిరోజూ ఉపవాసాలు – వ్రతాలు ఆరోగ్యానికి మంచిదికాదు. కాని వారానికి ఒకటి రెండుసార్లు ఉపవాసం వుండటం; పళ్ళు – పాలు తీసుకోవడం చాలా మంచిది. డైటింగ్ వలన చేకూరే ప్రయోజనం ఉపవాసాల వలన లభిస్తుంది.

* శివరాత్రి రోజు జాగరణ చేయడంవల్ల ముక్తి వచ్చినా రాకపోయినా – ఆ వ్యక్తిలో దృఢత్వం – దీక్ష పెరుగుతాయి. పబ్లిక్ పరీక్షలప్పుడు కూడా రాత్రంతా జాగరణ చేయలేనివారు శివరాత్రి రోజు అవలీలగా రాత్రంతా జాగరణ చేస్తారు. వారిలో వున్న పట్టుదలే వారిచేత అలా చేయిస్తుంది. తాను తల్చుకుంటే రాత్రంతా మేల్కొని వుండగలను. లేదా ఇంకేదైనా క్లిష్టమైన పనైనా చేయగలనన్న ఆత్మ విశ్వాసం అతడిలో పెరుగుతుంది. 'పండుగ రోజు జాగరణ చేస్తే పుణ్యం కల్గుతుంది.

నా బాధలు – సమస్యలు తీరుతాయన్న గట్టి నమ్మకమే అతడిలోని పాజిటివ్ ఔట్‌లుక్‌ను ఇనుమడిస్తుంది.

ఇంతేకాక కొన్నిరకాల చిన్నతరహా మానసిక సమస్యలు – జబ్బులు, డిప్రెషన్, న్యూరోసిస్ లాంటి వాటికి జాగరణ (Sleep deprivation) ఒక చికిత్సగా కూడా పనిచేస్తుందని కూడా కొన్ని పరిశోధనలు నిర్ధారించాయి. బాధతో, దిగులుతో, నీరసంతో, దుఃఖంతో వున్న వ్యక్తి జాగరణ తర్వాత చాలా హుషారుగా, చలాకీగా, సంతోషంగా కన్పిస్తే అది జాగరణ మహత్యమే!

* ఈ కథలో రెండు పాత్రలు వున్నాయి –

ఒకామె ప్రొఫెసర్ రమాదేవి; రెండవ ఆమె సగటు స్త్రీ జలజ.

ఇద్దరి సమస్య ఒకటే – పిల్లల కోసం ఆరాటం!

రమాదేవి చదువుకున్న స్త్రీ గనక సైన్సు ప్రకారం తన సమస్యకి పరిష్కారం దొరికింది. సగటు స్త్రీ జలజకి అవి ఏమీ తెలియవు. అత్తగారి నమ్మకం ప్రకారం జాతరకెళ్ళింది.

**మొక్కుబడివలన/ తీర్థయాత్రలకు వెళ్ళడం వలన ఎవరైనా గర్భవతులయితే – అందరికీ జలజకు ఎదురయిన అనుభవమే ఎదురయి వుంటుంది అనుకోవడం చాలా పొరపాటు. నూటికో కోటికో ఒకటిగా ఇటువంటి సంఘటన జరగవచ్చు. అరుదైన ఆ సంఘటనే ఇటువంటి కథగా, బాపు 'వంశవృక్షం' సినిమాగా మీ ముందుకి వస్తాయి.**

తీర్థయాత్రల వలన టెన్షన్ తగ్గి స్పెర్మ్/ఎగ్ రిలీజ్ వలన షుగర్ కంట్రోల్ వలన పిల్లలు పుట్టడానికి చాలా చాలా అవకాశాలున్నాయని మరోమారు గుర్తుచేస్తున్నాను.

* భర్త అసమర్థుడయితే, దీర్ఘరోగి అయితే స్త్రీ ఈ కథలోని రమాదేవిలా ఇతరత్రా తల్లి కావడానికి ప్రయత్నించవచ్చు. ఈ తరం ఆ ప్రయత్నం చేస్తోంది.

స్పెర్మ్ బ్యాంక్‌లో 'డోనార్' పేరు, చిరునామా వుండవుగాని అతడి ఎత్తు – బరువు – మనిషి రంగు – కనుపాపల తీరు – జుత్తు – అతడి విద్యార్హతలు – హాబీలు – అతడి వంశంలో ఎవరికైనా దీర్ఘరోగాలు వున్నదీ ఎట్సెట్రా ఎట్సెట్రా సమాచారమంతా అందజేస్తారు. ఎందుకంటే – భార్యాభర్తలు, ఇద్దరి కుటుంబసభ్యులూ నలుపు అనుకోండి, ఆ కుటుంబంలో ఎర్రగా దొండపండులా వున్న పాప పుట్టిందనుకోండి, అందరూ కనుబొమ లెగరేస్తారు – దానిని వివారించడానికి! సాధారణంగా తలిదండ్రుల లక్షణాలలో 70 శాతం లక్షణాలు కలిసిన డోనార్ స్పెర్మ్‌ను ఎన్నిక చేస్తారు. ఇంత పర్‌ఫెక్ట్‌గా రికార్డు మెయిన్‌టెయిన్ చేసే స్పెర్మ్ బ్యాంక్ నాకు తెలిసినంతవరకు బొంబేలో వున్నది.

ముక్తాయింపు: రమాదేవి నిర్ణయంపై నేను వ్యాఖ్యానించను. అది సిద్ధాంతాలకు, వ్యక్తిత్వాలకు సంబంధించినది. కథలోని సంఘటన వెనుకవున్న మెడికల్ రీజనింగ్‌ని మీ ముందుంచడమే నా ధ్యేయం. నా ఈ ప్రయత్నంలో కొందర్నయినా ఎద్యుకేట్ చేయగలిగితే నా ఈ ప్రయత్నం ఫలించినట్టే.

– 